# ముఖ్యమంత్రి సహాయనిధి పేద మధ్యతరగతి ప్రజలకు వరం...





మెట్ పల్లి జూన్ 13 (వుదయం విలేకరి) మెట్పల్లి పట్టణ వెల్లుల్ల రోడ్డులో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 17 లక్షల 72 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం జువ్వాడి భవన్లో లబ్ధిదారులకు అందజేసిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో ఖర్చయిన డబ్బులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గత అసెంబ్లీలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ నూతన పథకాలను అందజేస్తూ ముందుకు సాగుతుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసోద్దీన్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు భూమి పూజ...

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత...

## తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ





కోరుట్ల జూన్ 13 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ 10 లక్షల రూపాయలు నిధుల మంజూరు చేపించి శనివారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చేర్మెన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు అనంతరం గుండంపల్లి గ్రామానికి చెందిన కె లక్ష్మి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 24 వేల 500 రూపాయల మంజూరు కాగా జువ్వాడి నర్సింగరావు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నరసింహారావు తో పాటు మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వనతడుపుల పుష్పలత నర్సయ్య మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



జిన్నారం జూన్ 13(వుదయం ప్రతినిధి)

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ దీనా ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వార్డు అభివృద్ధే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వార్డు సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలా కట్టుబడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్ గౌడ్, కాంట్రాక్టర్ శ్రీశైలం, కాలనీవాసులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు జగిత్యాల ఐఎంఏ ముందడుగు...

## ఐఎంఏ చేపట్టే యాంటీ డ్రగ్ 3కే రన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల జూన్ 13 (వుదయం ప్రతినిధి) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో 26 జూన్ 2026న నిర్వహించనున్న యాంటీ డ్రగ్ 3కే రన్ కరపత్రాన్ని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను లక్ష్యంగా చేసుకుని సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల వ్యసనం దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు డ్రగ్స్ దుర్వినియోగంపై ప్రజల్లో ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు ఐఎంఏ జగిత్యాల చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రోత్సహించేందుకు వైద్యులు ముందుకు రావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు రన్ స్ట్రాంగ్ లివ్ ఫ్రీ సే నో టు డ్రగ్స్ అనే నినాదంతో నిర్వహించనున్న ఈ 3కే రన్ పాత బస్టాండ్ దగ్గర లోని శ్రీ వివేకానంద మినీ స్టేడియం నుండి ఐఎంఏ భవన్ వరకు జరగనుంది విద్యార్థులు యువత వైద్యులు ప్రజాప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని సమాజానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ఈ అవగాహన పరుగు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజం




లోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని.యువత ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సంకల్పిద్దామని వారు పిలుపునిచ్చారు ఈ యాంటీ డ్రగ్ 3కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్ డాక్టర్ వడ్లూరి శ్రవణ్ కుమార్ డాక్టర్ బండెల విజయ్ డాక్టర్ ఇనుగురతి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# అభ్యాస్ ఉప్పెర ప్రైమరీ స్కూల్




కోరుట్ల జూన్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బాలాజీ రోడ్ రాంనగర్ లో శ్రీరాముల ప్రవీణ్ అభ్యాస్ ఉప్పెర ప్రైమరీ స్కూల్ ను ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ భారతీయ జనతా పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ విచ్చేసి ఉపాధ్యాయురాలు శోభ పాత్రికేయులు వార్త విలేకరి రాజేందర్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాడవేణి నరేష్ తో పాటు ఉపాధ్యాయురాలు శోభ పాత్రికేయులు వార్త విలేఖరి రాజేందర్ పలువురు ప్రముఖులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పాలంలో సందడి చేసిన ఆరుద్ర పురుగులు



జిన్నారం జూన్ 13(వుదయం ప్రతినిధి): జిన్నారం మండలంలో గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చల్లటి వాతావరణంతో ఆరుద్ర పురుగులు వచ్చేశాయి. శనివారం ఆరుద్ర పురుగుల ఆగమనంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మామూలుగా ఇవి కనిపిస్తే వర్షాలు పుష్కలంగా కురుస్తాయని రైతుల నమ్మకం. ఈ క్రమంలో మండలంలోని పలు గ్రామాల్లో తొలకరి వర్షం పలకరింపులతో అందమైన ఎర్రటి ఆరుద్ర పురుగులు నేలపై కనిపించాయి. ఆరుద్ర కార్తె రాకముందే పంట పొలాల్లో కనిపించడం శుభసూచకమని రైతులు చెబుతున్నారు. వారం రోజుల ముందే కనిపించడం వల్ల పంట దిగుబడి పెరుగుతుందని ఇవి పంటలకు మిత్ర పురుగులని మండల రైతులు చెబుతున్నారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం...

## భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి

## భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు









కోరుట్ల జూన్ 13 (వుదయం ప్రతినిధి) భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టి 12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో మన బడి - మన బాధ్యత" (స్వచ్ఛ పాఠశాల) కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు లు పాల్గొని మాట్లాడుతూ శనివారం భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్నీ గ్రామాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ప్రభుత్వ పాఠశాలలో రూమ్స్ టేబుల్స్ బోర్డ్స్ పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగిందని తెలిపారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం మండలంలో విజయవంతంగా నిర్వహించామన్నారు ఇంత గొప్ప కార్యక్రమంలో బీజేపీ సర్పంచులు ఉపసర్పంచులు అన్నీ గ్రామాల వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సమైక్య భవన అభివృద్ధి పనులకు ఎస్డిఎఫ్ నిధుల మంజూరు...

## మహిళా సంఘ సభ్యులకు ప్రోసిడింగ్ పత్రం అందజేత...

## తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూన్ 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమం భాగంగా పంట పొలాల సంరక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ సందర్బంగా మండల వ్యవసాయ ఆధికారిని ఆర్ నాగమణి పాల్గొని మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు ముఖ్యంగా వరి కొయ్యకాళ్లకు నిప్పు పెట్టకూడదని అలాంటి చర్యల వల్ల నేల సారవంతం దెబ్బతినడంతో పాటు అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 27 ప్రకారం ఈ సూచనలను అతిక్రమించే రైతులపై గ్రామ పంచాయితీలు జరిమానాలు విధించే చర్యలు తీసుకుంటాయని తెలియజేశారు అలాగే ఈ వానాకాలంలో రైతులు తప్పకుండా సన్నారకాలను సాగు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగారెడ్డి ఏఈఓ షమీనా గ్రామ ప్రముఖులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# పింఛన్ ఆగకుండా ఉండాలంటే 3 రోజులే టైం

## FRS అప్‌లోడ్ చేయని 417 మందికి మున్సిపల్ కమిషనర్ అలర్ట్



నాగర్ కర్నూల్ జూన్ 13 (వుదయం ప్రతినిధి) బ్యాంకు అకౌంట్‌లో ఆసరా పింఛన్ వస్తుందా? అయితే ఇది మీకోసమే. FRS యాప్‌లో వివరాలు అప్‌లోడ్ చేయని వారి పింఛన్ నిలిచిపోతుందని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 2652 మంది లబ్ధిదారుల డేటాను FRSలో నమోదు చేస్తున్నారు. ఇప్పటివరకు 2235 మంది పూర్తయ్యారు. ఇంకా 417 మంది పెండింగ్‌లో ఉన్నారు. ఆ 417 మంది లబ్ధిదారులు సోమవారం నుంచి 3 రోజుల్లోపు మున్సిపల్ కార్యాలయానికి లేదా తమ వార్డ్ ఆఫీసర్‌కు వెళ్లి FRS అప్‌లోడ్ చేయించుకోవాలి. గడువు దాటితే పింఛన్ ఆగిపోతుంది. పెన్షనర్లు లేదా కుటుంబ సభ్యులు వెంటనే సంప్రదించి ప్రక్రియ పూర్తి చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి కోరారు

# ఎడ్ల గురువారెడ్డి సేవలు మరిచిపోలేనివి: నందిని సిద్ధారెడ్డి

## ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి...

## సిద్దిపేట తొలి ఎమ్మెల్యే 15వ వర్ధంతి వేడుకల్లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డిమాండ్



సిద్ధిపేట, జూన్ 13 (వుదయం బ్యూరో): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సిద్ధిపేట తొలి ఎమ్మెల్యే, ప్రజా రక్షకుడు కామ్రేడ్ ఎడ్ల గురువారెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం సిద్ధిపేట పట్టణంలోని విక్టరీ చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి, రచయిత నందిని సిద్ధారెడ్డి హాజరై, గురువారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో కామ్రేడ్ ఎడ్ల గురువారెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో ఆయన ధైర్యసాహసాలతో పాల్గొని ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పనిచేశారని పేర్కొన్నారు.

అధికారాన్ని ప్రజాసేవకు సాధనంగా భావించి, రైతులు, కూలీలు, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి ఎడ్ల గురువారెడ్డి. నేటి తరానికి ఆయన జీవితం ఆదర్శప్రాయం. తెలంగాణ చరిత్రలో ఆయన చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తిని యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకోసం ఆయన జీవిత చరిత్రను రాష్ట్ర పాఠ్యపుస్తకాలలో చేర్చాలి అన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ, ఎడ్ల గురువారెడ్డి కమ్యూనిస్టు ఉద్యమానికి, రైతాంగ పోరాటాలకు చేసిన సేవలు అపారమన్నారు. ప్రజా సమస్యలపై రాజీపడకుండా పోరాడిన నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనమిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.

ఈ వర్ధంతి వేడుకల్లో ఎడ్ల గురువారెడ్డి స్మారకార్థం పలువురు ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు.

డాక్టర్ పాపయ్య (తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు), అంజయ్య(సీనియర్ ప్రాతికేయులు రంగాచారి (TUWJ జిల్లా అధ్యక్షులు) కడవేరుగు రాజనర్సు (మాజీ మున్సిపల్ చైర్మన్)ఎడ్ల వెంకటరామిరెడ్డి (సీపీఐ సీనియర్ నాయకులు) కిష్టపురం లక్ష్మణ్ (సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు) సీపీఐ నాయకులు గజాభీమకర్ బన్సీలాల్, హరిఫ్, చంద్రం, మల్లేశం, భిక్షపతి తదితరులు. పాల్గొన్నారు

# నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం






నాగిరెడ్డిపేట్,వుదయం : టీపీసీసీ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ సభ్యులను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన ప్రచారం చేయడం లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని పార్టీ నాయకత్వం సూచించిందన్నారు. ప్రజలకు పార్టీకి మధ్య వారధిగా నిలిచి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని కోరారు.అనంతరం నూతన కమిటీ సభ్యులు తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు

## – మంత్రి జూపల్లి కృష్ణారావు



ఆదిలాబాద్, జూన్ 13: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మావల మండల కేంద్రం బట్టిసావర్గాం గ్రామంలో రూ.1.43 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవనాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. నూతన భవనంలోని వైద్య సేవల విభాగాలను పరిశీలించిన మంత్రి, ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ పీహెచ్‌సీ ద్వారా మావల మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సాధన, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం

## రిమ్మ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు





ఆదిలాబాద్ : ఆదివాసీల ఆచార సంప్రదాయాలు దేశానికి ఆదర్శమని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎక్సైజ్, ప్రోహిబిషన్, పర్యాటక శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఆదివాసీ గ్రామాల అభివృద్ధిని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని పేర్కొన్న ఆయన, సిరికొండ మండలం రిమ్మ గ్రామాన్ని అన్ని మౌలిక వసతులతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో శనివారం పర్యటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన కవిత-సోము, తొడసం సుదర్శన్-మధుబాయి, సీతాబాయి-దేవరావు కుటుంబాలతో ఆయన మాట్లాడి గృహ నిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వ సహకారంతో సొంతింటి కల నెరవేరడం సంతోషకరమని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ గృహాల పథకంలో భాగంగా రిమ్మ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి ఇప్పటి వరకు 69 ఇళ్ల నిర్మాణం పూర్తయినట్లు మంత్రి తెలిపారు. అర్హులైన మిగిలిన కుటుంబాలకు కూడా దశలవారీగా గృహాలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామానికి అవసరమైన బీటీ రహదారి నిర్మాణంపై కూడా త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ గ్రంథాలయ నిర్మాణానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు, సామాజిక భద్రతా పెన్షన్లు అందించేందుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. గ్రామ స్థాయి అభివృద్ధి ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఖానాపూర్ శాసనసభ్యులు వేద్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. రిమ్మ గ్రామ అభివృద్ధి ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, సర్పంచ్ పెందూర్ జంగుబాయి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పాలన ప్రపంచానికే ఆదర్శం




ఆదిలాబాద్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశం అభివృద్ధి, పేదల సంక్షేమ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో ప్రతి రంగంలో వేగవంతమైన అభివృద్ధి సాధ్యమైందని, దేశం గ్లోబల్ స్థాయిలో బలమైన స్థితికి చేరుకుందని ఆయన అన్నారు.
ఆదిలాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్ ముస్తపురే తదితర నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వ హయాంలో దేశం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ స్థాయికి చేరి పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని ఆయన అన్నారు. తెలంగాణలో కూడా కేంద్ర నిధులతో రహదారులు, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు.
ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, మోదీ నాయకత్వంలో దేశ ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయిలో పెరిగిందని అన్నారు. గతంలో అభివృద్ధి నెమ్మదిగా జరిగేదని, ఇప్పుడు నిర్ణయాలు వేగంగా తీసుకుని అమలు చేసే స్థితికి దేశం చేరుకుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి అందుతోందని చెప్పారు. ఆదిలాబాద్ ప్రాంతంలో రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో కేంద్ర నిధులు కీలకమన్నారు.
"సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్" అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. దేశ సేవే ధ్యేయంగా ప్రతి పౌరుడి అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు.

# జన్నారం డీటీగా మస్కూర్ అలీ ఖాన్ బాధ్యతల స్వీకరణ



జన్నారం,జూన్ 13(వుదయం విలేఖరి) జన్నారం మండల డిప్యూటీ తహసీల్దార్‌గా మస్కూర్ అలీ ఖాన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతకాలం ఇక్కడ విధులు నిర్వర్తించిన డీటీ రామ్మోహన్ ఎల్లంపల్లి ప్రాజెక్టు ఆఫీసర్‌గా బదిలీ కావడంతో, ఆయన స్థానంలో కోటపల్లిలో డీటీగా విధులు నిర్వహిస్తున్న మస్కూర్ అలీ ఖాన్‌ను జన్నారం తహసీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్‌గా అధికారులు నియమించారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం మస్కూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ, భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలకు సహకరిస్తామని అన్నారు.

# ఇండియన్ ఆర్మీకి ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు







కాగజ్ నగర్ ( వుదయం ప్రతినిధి ) కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న మాండోరే శంకర్(బి.ఎ ) గౌత్రే కళ్యాణ్( బి.కాం) కొమినవేని సతీష్( బి.ఎస్సి) ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్ గా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే. శ్రీదేవి కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ లక్ష్మీనరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్ నియామకాల కోసం గత సంవత్సరం జరిగిన ఎంపిక ప్రక్రియలో పాల్గొని రాత పరీక్ష మరియు శారీరక పరీక్షలలో ప్రతిభ చాటి ఇటీవల నియామక ఉత్తర్వులు అందుకున్న వీరిని కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు అభినందించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తరచు వివిధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన కల్పించడంతో పాటు వ్యక్తిగత శిక్షణ అందించడం, కెరీర్ గైడెన్స్ సెల్ తరపున ఆయా ఉద్యోగ నోటిఫికేషన్లపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. సోమవారం నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫారెస్ట్ బీట్ ఆఫిసర్,పోలీస్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇతర వివరాలకు 7013607011 సంప్రదించాలని సూచించారు.

# జన్నారం ఐటీఐ-ఏటీసీ ప్రిన్సిపాల్‌గా రమేష్ పదోన్నతి



జన్నారం,జూన్ 13(వుదయం విలేఖరి) జన్నారం మండలం ఐటీఐ, ఏటీసీ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న రమేష్‌కు శుక్రవారం ఉన్నతాధికారులు ప్రిన్సిపాల్‌గా పదోన్నతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.గత 10 రోజుల క్రితం మంచిర్యాల నుండి జన్నారం కళాశాల బాధ్యతలు స్వీకరించిన రమేష్, ఇన్చార్జ్ ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. ఇప్పుడు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు.పదోన్నతి పొందిన అనంతరం రమేష్ మాట్లాడుతూ, జన్నారం ఐటీఐ, ఏటీసీ కళాశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్పిస్తూ, కళాశాలను అభివృద్ధి దశకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఐటిఐ, ఏటీసీ లలో వివిధ కోర్సులలో అడ్మిషన్ పొందుటకు ఈనెల 30వ తేదీ వరకు గడువు పెంచడం అయినదని పేర్కొన్నారు.

# తమ భూమిలో పాతిన జెండాలు తొలగించి న్యాయం చేయాలంటూ పట్టాదారుల ఆవేదన



జన్నారం,జూన్ 13(వుదయం విలేకరి) తమ భూమిలో పాతిన జెండాలను తొలగించి తమకు న్యాయం చేయాలంటూ జన్నారంలో కొనుగోలు చేసిన భూమి పట్టాదారులు ద్యావరశెట్టి శ్రీధర్,వుత్తూరు ప్రభాకర లు అధికారులను వేడుకున్నారు.శనివారం రోజున వారు స్థానిక ప్రెస్ క్లబ్ లో భూమికి సంబంధించిన అన్ని పత్రాలు, పట్టా పాస్ బుక్ లను చూపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్నారం శివారులోని సర్వే నెంబర్ 79లో గల 35 గుంటల భూమిని పెంద్రం సురేష్ వద్ద 2021లో కొనుగోలు చేశామని, తాము ఎవరి భూమిని కబ్జా చేయలేదని తెలిపారు.కొనుగోలు చేసి ఐదు సంవత్సరాలు గడిచిందని చెప్పారు.తమ అవసరాల నిమిత్తం ఇట్టి భూమిని అమ్మే సమయంలో సోయం లక్ష్మణ్, సోయం పారుబాయి భూమికి సంబంధించిన ఎలాంటి కాగితాలు లేకుండా ఆ భూమి తమది అని చెప్పారని ఆరోపించారు.పాషా, ప్రసాద్, వాజిద్, పెంద్రం రాజేశ్వర్, కొట్నాక మనోజ్, కోవ విజయ్ అను వ్యక్తుల ప్రోద్బలంతో తమను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా, తమ స్థలంలో జెండాలు పాతారని, అనవసర ర్యాలీ నిర్వహించి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించారని వాపోయారు. దీంతో భూమి అమ్ముడుపోకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు.సర్వే నెంబర్ 79లో ఉన్న 35 గుంటల భూమిని న్యాయ నిపుణుల సలహాతో సర్వే నెంబర్ 80లో పట్టా బదిలీ చేయించుకుని భూమి పొజిషన్‌ను సరి చేసుకున్నామని స్పష్టం చేశారు. అంతేతప్ప తాము ఆదివాసీల భూమిని ఆక్రమించుకోలేదని అన్నారు. చివరగా తమ భూమిలో పాతిన జెండాలను తొలగించి, ఈ నెల 10వ తేదీన ర్యాలీకి ప్రోత్సహించిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని పట్టాదారులు ధ్యావరశెట్టి శ్రీధర్, ఉత్తూరి ప్రభాకర్ లు రెవిన్యూ అధికారులను కోరారు.

# ఉచిత హ్యాండీక్రాఫ్ట్ జ్యువెలరీ వర్క్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



కామారెడ్డి, జూన్ 13 (వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆర్సెటీ ఆధ్వర్యంలోని హ్యాండీక్రాఫ్ట్ జువెలరీ వర్క్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ప్రారంభమయ్యాయని ఆర్సెటి డైరెక్టర్ అమర్ సింగ్ శనివారం తెలిపారు. 14 రోజుల శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. కామారెడ్డి జిల్లా గ్రామీణ ప్రాంత మహిళలు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ , ఐదు ఫోటోలతో నసురుల్లాబాదులోని ఆర్సిటీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 92475 40478 నెంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవాలన్నారు.

# బదిలీపై వెళ్తున్న అటవీ అధికారులు, సిబ్బందికి ఘన వీడ్కోలు



జన్నారం, జూన్ 13(వుదయం విలేఖరి) బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్తున్న అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి వీడ్కోలు సమావేశం నిర్వహించి సత్కారం చేశారు. శుక్రవారం రోజున సాయంత్రం ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో తాళ్లపేట, జన్నారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు సుష్మా రావు, లక్ష్మీనారాయణ, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పోశమల్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు రవి, నహిదా, గోవింద్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు వెంకటేష్, సాయిలను శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఎఫ్డిఓ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులకు బదిలీలు సహజమేనని, వారు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ రామ్మోహన్, జన్నారం, ఇందన్‌పల్లి రేంజ్ అధికారులు వికాస్, లక్ష్మీనారాయణ మరియు డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూసల కులానికి శుభవార్త – డీఎన్‌టిగా అధికారిక గుర్తింపు

## విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణి



ఆర్మూర్, జూన్ 13, వుదయం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎన్‌టీ (డినోటైడ్ ట్రైబల్స్ ) కులాల జాబితాలో పూసల కులానికి అధికారిక గుర్తింపు లభించడం పట్ల పూసల సమాజం హర్షం వ్యక్తం చేసింది. ఈ గుర్తింపు కోసం కృషి చేసిన కేంద్ర డీఎన్‌టీ కమిషన్ బోర్డు కార్యదర్శి అప్పారావు, ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, మాజీ బీసీ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఐఏఎస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో డీఎన్‌టీ సర్టిఫికెట్లు జారీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం మరింత ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ విజయానికి పూసల సంఘాలు, నాయకులు, యువత, మహిళలు, కుల పెద్దలు అందించిన సహకారం అమూల్యమని జిల్లా అధ్యక్షుడు రంగన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుబాబు, వినోద్ కుమార్, నరేష్, రవి, రమణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పతకం సాధించిన సాయి హర్షిత



బెజ్జూర్ (వుదయం ప్రతినిధి) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానపల్లి మండలం లంబడి ఏటి గ్రామానికి చెందిన అజ్మీర రజిత విజయ్ కుమార్ ల కూతురు అజ్మీర సాయి హర్షిత అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి దక్షిణాసియా చాంపియన్ సాఫ్ట్ బేస్ బాల్ లో బంగారు పతకం సాధించారు. సాయి హర్షిత బంగారు పతకం సాధించడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టుదల అంకితభావం కష్టపడే తత్వం ఉన్నందునె బంగారు పతకాన్ని సాధించడం జరిగిందని, రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో విజయాలు నిరంతరం కొనసాగాలని ఈ విజయం దేశం మొత్తానికి గర్వకారణం అని పలువురు అభినందించారు.

# విద్యుత్ ఏఈని వెంటనే నియమించాలి



జన్నారం,జూన్ 13(వుదయం విలేకరి) జన్నారం మండలానికి విద్యుత్ ఏఈని వెంటనే నియమించాలని మండల ప్రజలు కోరారు.మూడు వారాల క్రితం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి మండలంలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. అధికారుల పనితీరుపై విమర్శలు రావడంతో స్థానిక ఏఈని అధికారులు జైనూర్ మండలానికి ట్రాన్స్‌ఫర్ చేశారు.అయితే వర్షాకాలం సమీపిస్తుండటంతో విద్యుత్ వ్యవస్థను పర్యవేక్షించేందుకు రెగ్యులర్ ఏఈ అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. వెంటనే జన్నారం మండలానికి ఏఈ ని నియమించి కరెంటు కోతలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా...

## బత్తుల ప్రదీప్ నియామకం



ధర్మపురి,జూన్13(వుదయంప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం ధర్మపురి నియోజక వర్గం, పెగడపెల్లి గ్రామానికి చెందిన బత్తుల ప్రదీప్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమితుల య్యారు.శనివారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పుల మహేష్ ఆయ నకు నియామక పత్రాన్ని అంద జేశారు.సంఘం నిబంధనల ప్రకా రం ఈ నియామక పదవీ కాలం 5 సంవత్సరాల పాటు కొనసాగు తుందని నియామక పత్రంలో పేర్కొన్నారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ కొప్పుల మహేష్ నేతృత్వం లో జరిగే సంఘం నిర్ణయాలకు కట్టుబడి,క్రియాశీలకంగా పాల్గొంటూ ఉప సర్పంచుల సంఘం చైతన్యానికి, హక్కుల సాధనకు కృషి చేయాలని ప్రదీప్‌ను కోరారు.ఈ నియామక బాధ్యతలు తక్షణ మే అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిం చిన బత్తుల ప్రదీప్‌కు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు లావుడ్యా రాములు నాయక్,ప్రెసిడెంట్ కొప్పుల.మహేష్,నియోజకవర్గ, మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు,గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోదాడ మున్సిపాలిటీలో పెద్దవాగు పూడికతీతపై ఆరోపణలు

**మండల వ్యవసాయ అధికారిని నాగమణి**



కోదాడ, జూన్ 13(వుదయం) కోదాడ మున్సిపాలిటీలో చేపడుతున్న పెద్దవాగు పూడికతీత పనుల్లో అక్రమాలు జరిగాయంటూ స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. వాగులో నుంచి తొలగించిన పూడికను సరైన విధంగా తరలించకుండా అదే వాగు పరిసరాల్లో పోస్తుండటంతో, వర్షాలు వస్తే మట్టి మళ్లీ వాగులోకే చేరే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో ప్రభుత్వ పనుల పేరుతో తీసిన మట్టిని ప్రైవేట్ అవసరాలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వాలు మారినా ఒకే కాంట్రాక్టర్‌కు వరుసగా పనులు దక్కుతున్నాయనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి పనులపై జరిగిన చర్చల నేపథ్యంలో ఈ అంశం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# బీఆర్ఎస్‌లో చేరిన ప్రముఖ న్యాయవాది మంద నగేష్

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



నల్గొండ పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నల్లగొండ బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి మంద నగేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం మంద నగేష్ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, యువత బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందనే నమ్మకం తనకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, నల్లగొండ జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అస్వస్థకు గురైన 11 మంది..

## రామగుండం మెడికల్ కాలేజీ విద్యార్థులు

## బర్త్ డే పార్టీకి బిర్యానీ తినడంతో ఘటన

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్టూడెంట్స్



పెద్దపల్లి జూన్13(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా రామగుండంలో సింగరేణి మెడికల్ కళాశాల (సిమ్స్) కు చెందిన 11 మంది విద్యార్థులు శనివారం అస్వస్థతకు గురయ్యారు. మెడికల్ కాలేజీకి చెందిన విద్యార్థుల్లో ఒకరి బర్త్ డే పార్టీ నేపథ్యంలో గోదావరిఖని కవిత థియేటర్ సమీపంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న ఓ రెస్టారెంట్‌లో బిర్యానీ తిన్న అనంతరం వారికి వాంతులు, విరోచనాలకు గురయ్యారు. అస్వస్థకు గురైన మెడికల్ కాలేజ్ విద్యార్థులను హుటాహుటిన గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని, అందరికీ పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తున్నామని ఆర్ఎంఓ కృప బాయ్ వెల్లడించారు. సదరు మెడికల్ కాలేజీ విద్యార్థులు స్థానికంగా ఓ ప్రైవేటు రెస్టారెంట్లో బిర్యాని తిన్న అంశంపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తే ఫుడ్ పాయిజనింగ్ కు సంబంధించిన అసలు వివరాలు తెలుస్తాయి.

# దుబాయ్ ప్రమాద బాధితుల మృతదేహాలను స్వస్థలాలకు త్వరగా పంపించాలి: ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం

## దుబాయ్‌లోని 'బుర్జీల్' ఆసుపత్రి ప్రతినిధులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి - డా. షంషీర్ వయలిల్ సేవలకు కృతజ్ఞతలు



కరీంనగర్ జూన్ 13 (వుదయం ప్రతినిధి): ఇటీవల దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు వలస జీవుల మృతదేహాలను త్వరిత గతిన స్వస్థలాలకు పంపించాలని చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం దుబాయ్‌లోని ప్రముఖ 'బుర్జీల్' ఆసుపత్రి ప్రతినిధులను కోరారు.దుబాయ్ పర్యటనలో భాగంగా శుక్రవారం ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, మృతదేహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బుర్జీల్ హోల్డింగ్స్ చైర్మన్ డా. షంషీర్ వయలిల్ మానవతా దృక్పథంతో ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురి కుటుంబాలకు, గాయపడిన 9 మంది క్షతగాత్రులకు భారీ ఆర్థిక సాయం ప్రకటించడం పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. డా. షంషీర్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కంపెనీ ప్రతినిధులైన విజయ్‌కుమార్, అహ్మద్ బిన్ సులేమాన్, ఉస్నిక్కట్టిడ్, డా. పంకజ్ కుమార్ భట్‌లను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. బుర్జీల్ ప్రతినిధులను హైదరాబాద్‌కు ఆహ్వానించిన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు సాయం చెక్కులు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు సత్యంగౌడ్, తెలంగాణ సామాజిక కార్యకర్తలు శ్రీనివాస్ రావు, షామ్యూల్, సలావుద్దీన్, ఎస్‌వి రెడ్డి, మహిపాల్ యాదవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. దుబాయ్‌లో ఎమ్మెల్యే పర్యటనను సామాజిక కార్యకర్తలు నర్సింహులు, సత్యనారాయణ, భీంరెడ్డి, దేవేందర్ రెడ్డి నిర్వహణలో సహకరిస్తున్నారు అని అన్నారు.

# నల్గొండ సిట్రస్ రైతులకు సిగ్నోవా శుభవార్త – గమ్మోసిస్ నివారణకు 'నెమటోజ్' ఆవిష్కరణ

నల్గొండ జిల్లాలోని సిట్రస్ (బత్తాయి) రైతులు ఎదుర్కొంటున్న గమ్మోసిస్ సమస్యకు పరిష్కారంగా సిగ్నోవా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రత్యేక ఉత్పత్తి 'నెమటోజ్' (NEMATOJ) ను ఆవిష్కరించింది. రాష్ట్ర సిట్రస్ సదస్సు2026కు ముందు నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ఈ ఉత్పత్తిని అధికారికంగా పరిచయం చేసింది. ఈ సందర్భంగా సంస్థ ముఖ్య నిర్వహణ అధికారి డాక్టర్ రాజేష్ కుమార్ శర్మ మాట్లాడుతూ, గమ్మోసిస్ వ్యాధి కారణంగా సిట్రస్ తోటలకు తీవ్ర నష్టం జరుగుతోందని, రైతుల దిగుబడులు, ఆదాయంపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు శాస్త్రీయ పరిశోధనల ఆధారంగా నెమటోజ్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ (టెక్నికల్) డాక్టర్ డి. శామ్యూల్ స్పార్జన్ మాట్లాడుతూ, గమ్మోసిస్‌తో పాటు సిట్రస్ క్యాంకర్, పొడరీ మిల్డ్యూ, సిట్రస్ సిల్లా, మాంగు మైట్ వంటి సమస్యలు కూడా రైతులను ఇబ్బంది పెడుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు సమగ్ర పంట నిర్వహణ పరిష్కారాలను అందించడమే తమ లక్ష్యమన్నారు. సిగ్నోవా సంస్థ నెమటోజ్‌తో పాటు న్యూట్రిసోల్ శ్రేణి, మంగ్ ప్లస్ సిట్రస్ స్పెషల్, అగ్రిమ్యాక్స్ సిట్రస్ స్పెషల్, ఎస్ఎన్++ వంటి ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇవి వ్యాధి నియంత్రణ, పురుగుల నివారణ, పోషక నిర్వహణ, మొక్కల పెరుగుదల, దిగుబడి వృద్ధికి దోహదపడతాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. నల్గొండ సిట్రస్ రైతులకు సమగ్ర సాంకేతిక సహకారం అందిస్తూ, నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు సిగ్నోవా కట్టుబడి ఉందని సంస్థ అధికారులు వెల్లడించారు.

# ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు యోధుల్లా పనిచేయాలి – మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఓటర్ల జాబితా పరిశీలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఒక్క కాంగ్రెస్ ఓటు కూడా వృథా కాకుండా కాపాడాలని, ఓటర్ల జాబితాలో చిన్న పొరపాటు కూడా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. బూత్ స్థాయిలో నిర్లక్ష్యం ఎన్నికల ఓటమికి దారితీస్తుందని పేర్కొన్నారు. బీజేపీ ఓటు చోరీ మాత్రమే కాకుండా సీటు చోరీ కూడా చేస్తోందని విమర్శించిన మంత్రి, మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు.




జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఇంటింటి సర్వే కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు చురుకుగా పాల్గొని ప్రతి అర్హుడి ఓటు హక్కును రక్షించాలని పిలుపునిచ్చారు.

# జబ్బునపడిన మణుగూరు 100 పడకల ఆసుపత్రి!

## ఏజెన్సీ ప్రజలకు అందని ప్రభుత్వ వైద్యం – సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 13 (వుదయం ప్రతినిధి)ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మణుగూరు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుతం ప్రజల విమర్శలకు గురవుతోంది. పేరుకు 100 పడకల ఆసుపత్రిగా ఉన్నప్పటికీ, రోగులకు అవసరమైన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని రోగులు, వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో కొందరు వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకపోవడం, రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల సేవలు ఆలస్యమవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పర్యవేక్షణ లోపంతో రోగులు గంటల తరబడి వైద్యుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని బాధితులు చెబుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అందాల్సిన వైద్య సేవలు అందకపోవడంతో కొంతమంది రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలని సూచిస్తున్నారనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, స్థానిక ఎమ్మెల్యే ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ పలు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నప్పటికీ, కొందరు సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజల్లో ప్రభుత్వంపై, ప్రజాప్రతినిధులపై వ్యతిరేక భావన ఏర్పడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. "ఆసుపత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నా, కొందరు సిబ్బంది వ్యవహారశైలి కారణంగా ప్రజలకు సరైన సేవలు అందడం లేదు. దీనివల్ల ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు చెడ్డపేరు వస్తోంది" అని రోగుల బంధువులు పేర్కొన్నారు.




ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి పరిస్థితులు కొనసాగడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి పనితీరుపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# 27 వేల స్కూళ్లను 4 వేలకు కుదింపు సరికాదు

**– టి పి టి ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బండారు శ్రీనివాస్**

సూర్యాపేట జూన్ 13 వుదయం ప్రతినిధి : పాఠశాలల సంఖ్యను 27,000 నుండి 4,000కు తగ్గించే ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బండారు శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట జిల్లా కార్యాలయంలో బండారు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఆఫీస్ బేర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే నేపథ్యంలో విద్యార్థులకు అన్ని టైటిల్స్ పుస్తకాలు, రెండు జతల యూనిఫాంలను వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. జనాభా గణన విధుల్లో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ నివేదికను తెప్పించి 50 శాతం ఫిట్మెంట్‌తో అమలు చేయాలన్నారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించి, జిల్లా విద్యాశాఖాధికారి, మండల విద్యాధికారి ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, జిల్లా కార్యదర్శి ఎలిపెద్ది సుధాకర్ రెడ్డి, జానయ్య, నల్ల చంద్రారెడ్డి, పోతురాజు నర్సయ్య, పుప్పాల రవికుమార్, పోలిశెట్టి శ్రీనివాస్, చట్ల శంకర్, తన్నీరు రమేష్, కోడెపాక మల్లిఖార్జున్, ఏనిగ నర్సిరెడ్డి, దీకొండ మహేష్, పూసపల్లి వెంకయ్య, పూసపల్లి మల్లయ్య, గంగాధర సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

నల్లగొండ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించిన దళిత క్రైస్తవుల మహాసభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 25లకు విరుద్ధంగా ఉన్నాయని, వాటిని వెంటనే రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. దళితులు ఏ మతంలోకి మారినా వారిపై సామాజిక వివక్ష కొనసాగుతూనే ఉందని, కుల వ్యవస్థ ప్రభావం అన్ని మతాలపై ఉందన్నారు. సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన దళితులకు ఎస్సీ హోదా కల్పించినట్లుగానే దళిత క్రైస్తవులకు కూడా అదే హక్కు ఇవ్వాలని కోరారు. క్రైస్తవ మతంలోకి మారిన అగ్రకులాల సామాజిక హోదా మారకపోతే, దళితుల హోదా మాత్రమే ఎందుకు మారుతుందని ప్రశ్నించారు. దళిత క్రైస్తవుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ నమ్మకద్రోహం చేసిందని విమర్శించిన ఆయన, 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల కారణంగా దళిత క్రైస్తవులు ఎస్సీ హోదా కోల్పోయారని పేర్కొన్నారు. ఈ అన్యాయాన్ని సరిదిద్దేందుకు దళిత క్రైస్తవులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. డా. బీఆర్ అంబేద్కర్, నెల్సన్ మండేలా, మార్టిన్ లూథర్ కింగ్ వంటి మహనీయుల స్ఫూర్తితో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. హక్కుల సాధన కోసం మరింత ప్రజా మద్దతు సమీకరించి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు, పసల శౌరయ్య, తీగల జాన్ శాస్త్రి, సమర్పన్ కుమార్, కొంపెల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




# ప్రాణాలు గుప్పిట్లో.. రైతన్నల గుండెల్లో గుబులు!

## కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం

## ఫోన్లు చేసినా పట్టించుకోని అధికారులు

## తాస్కానిగూడెంలో ప్రమాదకరంగా మారిన వైర్లు



చందూరు, జూన్ 13 (వుదయం): మండల పరిధిలోని తాస్కానిగూడెం గ్రామ రైతులు భయాందోళనల నడుమ కాలం వెళ్లదీస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని పొలాల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా వంగిపోయి, కూలడానికి సిద్ధంగా ఉన్నా.. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం 'మాకేం పట్టదు' అన్నట్లు వ్యవహరిస్తుండటంపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

**రింగ్ మోగినా.. స్పందన శూన్యం!**

"అయ్యా.. మా పొలంలో విద్యుత్ స్తంభం వంగిపోయి ప్రాణాలకు ముప్పుగా మారింది, దయచేసి వచ్చి చూడండి" అని రైతులు అధికారులకు ఫోన్ల మీద ఫోన్లు చేస్తున్నా, అవతలి వైపు నుంచి కనీస స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సెల్‌ఫోన్లకు కాల్స్ చేసి, మొరపెట్టుకున్నా.. 'చూస్తాం.. వస్తాం' అని దాటవేత ధోరణితో సమాధానాలు ఇస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో సమస్యను పరిష్కరించేందుకు ఎవరూ అడుగు ముందుకు వేయడం లేదని రైతులు మండిపడుతున్నారు. నిత్యం పొలాల్లోనే పనులు చేసుకునే రైతులకు, ప్రమాదకరమైన ఆ విద్యుత్ స్తంభం 'కాలయముడి'లా కనిపిస్తోందని వారు వాపోతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం..రైతుల ఆందోళన**

వంగిపోయిన విద్యుత్ స్తంభంపై నుంచి హైటెన్షన్ వైర్లు వెళ్తుండటంతో ఎప్పుడు ఏ క్షణంలో స్తంభం కూలిపోతుందో, ఎలాంటి విపత్తు సంభవిస్తుందోనని స్థానిక రైతులు వణికిపోతున్నారు. ఈ దారుణ పరిస్థితిపై పలుమార్లు లైన్‌మెన్ నుంచి మొదలుకొని ఉన్నతాధికారుల వరకు ఫిర్యాదులు చేసినా, విన్నవించుకున్నా క్షేత్రస్థాయిలో ఎలాంటి స్పందన కరువైందని రైతులు వాపోతున్నారు. అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.

**రెండు సంఘటనలు జరిగినా మారని తీరు!**

ఇటీవలే మండల పరిధిలో రెండు వేర్వేరు విద్యుత్ ప్రమాదాలు జరిగి రైతులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఇంతటి ఘోరాలు కళ్లముందు కదలాడుతున్నా.. విద్యుత్ శాఖ అధికారుల్లో మాత్రం చలనం రాకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవిస్తేనే గానీ అధికారులు నిద్ర లేవరా? అని రైతులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.


**తక్షణమే కొత్త స్తంభం వేయాలి!**

పొలాల్లో వంగిపోయిన ఆ ప్రమాదకర విద్యుత్ స్తంభాన్ని తక్షణమే తొలగించి, దాని స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలి. అలాగే గ్రామంలో వేలాడుతున్న, లూజ్‌గా ఉన్న విద్యుత్ వైర్లను వెంటనే సరిచేసి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలి. ఇకనైనా అధికారులు మొద్దునిద్ర వీడి తక్షణ చర్యలు చేపట్టాలని తాస్కానిగూడెం గ్రామ రైతాంగం కోరారు.

# జర్నలిస్టు సతీష్ కుమార్ కు పితృవియోగం

## పరామర్శించిన పలువురు జర్నలిస్టులు, ప్రముఖులు





జయశంకర్ భూపాలపల్లి జూన్ 13(వుదయం జిల్లా ప్రతినిధి) భూపాలపల్లి జిల్లా సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు, నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్ కు పితృవియోగం జరిగింది. తన తండ్రి ఎర్రం సమ్మయ్య వడదెబ్బ తగలడంతో శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. కాగా భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి అంత్యక్రియల్లో పలువురు జర్నలిస్టులు, ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ ను టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.దయాసాగర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చింతల కుమార్ యాదవ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివి రాజు, ములుగు జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్, భూపాలపల్లి జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, రాంబాబు, ప్రవీణ్, భాస్కర్, జోవర్ధన్, హనుమకొండ జిల్లా నాయకులు అనిల్ రెడ్డి, వెంకట్,సీనియర్ జర్నలిస్ట్ చెరుకు సుధాకర్, పరామర్శించారు, మరో వైపు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు జిల్లా నాయకులు గుర్రం దేవేందర్ లు పూలమాలవేసి నివాళులర్పించారు.టీయూడబ్ల్యూజే హెచ్ 143 నాయకులు మంతెన సమ్మయ్య, కక్కెర్ల జగన్, పృధ్వీ లు పరామర్శించి అంత్యక్రియలో పాల్గొన్నారు.అదేక్రమంలో టిఎస్ జేయు జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, నాయకులు గట్టు రవీందర్, కడపాక రవి, మారపల్లి చంద్రమౌళి, సతీష్ ను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.నవతెలంగాణ ఉమ్మడివరం జిల్లా రీజినల్ మేనేజర్ దేవేందర్ రావు వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి ములుగు జిల్లాల ఏడివిటీలు బాబు,ప్రశాంత్, గౌస్ పాషా,ప్రభాకర్ తోపాటు జిల్లాలోని ఆయా మండలాల నవతెలంగాణ విలేకరులు దూలం కుమారస్వామి, రహీం పాషా, రాజేందర్, సమ్మయ్యలు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# భారీ వర్షా లు – ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర

నాగర్ కర్నూల్ జూన్ 13: జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర సూచించారు.ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంపులు, చెక్‌డ్యామ్‌ల వద్దకు వెళ్లవద్దు. చెట్ల కింద, విద్యుత్ తీగలు, పోల్స్ దగ్గర నిల్చోరాదు. పాత ఇళ్లు, బలహీనమైన షెడ్లలో ఉండేవారు జాగ్రత్తగా ఉండాలి. వాహనాలు నెమ్మదిగా నడపాలి. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి. తడి చేతులతో స్విచ్ బోర్డులు ముట్టుకోరాదు. కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చైర్మన్ కోరారు.



## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



హసన్ పర్తి జూన్14 (వుదయం ప్రతినిధి): హసన్ పర్తి సీనియర్ జర్నలిస్ట్ కందుకూరి సంజీవ్ కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. హన్మకొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఈసి మెంబర్, సీనియర్ జర్నలిస్ట్ (ఆంధ్రజ్యోతి) కందుకూరి సంజీవ్ తల్లి కందుకూరి సమ్మక్క ఇటీవల అనారోగ్యం తో మరణించగా, శనివారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బోడ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ.




వరంగల్ జిల్లా వుదయ ప్రతినిధి జులై 13. : టీఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి మండలంలో బస్ స్టాండ్ సమీపంలో తెలంగాణ రక్షణ సేన జెండాను నర్సంపేట బాధ్యులు డా|| బోడ అనిల్ నాయక్ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా అనిల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుంట్ల కవితను సీఎంను చేయడమే టిఆర్ఎస్ పార్టీ నాయకుల లక్ష్యమని టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కూడా అనిల్ నాయక్ పిలుపునిచ్చారు. నర్సంపేట నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ బోడ అనిల్ నాయక్ సూచించారు. టిఆర్ఎస్ జండా పండుగలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ యొక్క పాంచజన్యం లాంటి వినూత్నమైన ఐదు పథకాల గురించి క్లుప్తంగా ప్రజలని వివరించడం జరిగింది. రాబోయే రోజులలో నల్లబెల్లి మండలం పరిధిలో పలు ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా మన మందరం సంఘటితమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణకు తరలివచ్చిన యువకులు మహిళలు రైతులకి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వంశీ, వాసు, బన్నీ, తన్వేష్, జష్వంత్, సురేష్, అభిషేక్, సరోజనమ్మ, లక్ష్మి, ఐలయ్య, మంగ్య, భరత్, చందు, అరుణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు తగ్గించి.. సేంద్రియ సాగుపై మొగ్గు చూపండి

### జిల్లా వ్యవసాయ అధికారి ఏస్. విజయ చంద్ర

### కన్నె సిమ్మర్ కానిస్టేబుల్ రాజు



కొత్తగూడ, జూన్ 13(వుదయం ప్రతినిధి ):రసాయన ఎరువులు తగ్గించి.. సేంద్రియ సాగుపై మొగ్గు చూపాలని జిల్లా వ్యవసాయ అధికారి ఏస్. విజయ చంద్ర అన్నారు. శనివారం మండలంలోని గుంజేడు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఏస్ . విజయచందర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. రైతులందరూ తమ పొలాల్లో పచ్చి రొట్ట పంటలను సాగు చేయాలని పిలుపునిచ్చారు. పచ్చిరొట్ట పంటలను భూమిలో కలియదున్నడం వల్ల మొక్కకు కావలసిన పోషకాలు సమృద్ధిగా అందుతాయని, తద్వారా భూసారం పెరుగుతుందని ఆయన రైతులకు వివరించారు.రసాయనిక ఎరువుల వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించి, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేయాలని ఆయన కోరారు. దీనిపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. అలాగే, పంటల వివిధ దశల్లో 'నానో యూరియా', 'నానో డి ఏ పి ' లనే వాడాలని రైతులకు సూచించారు.రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్నింటినీ దీనికి అనుసంధానం చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఓ , రాజు, (ఏఈవో)లు రాజ కుమార్ , రాజు, మూని ప్రసాద్‌లతో పాటు స్థానిక రైతులు బొజ్జ నర్సయ్య, లక్ష్మయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో అభివృద్ధికి ఉద్యోగులందరూ సహకరించాలి

### నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ మామిడాల సరస్వతి.



నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 13.: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపోలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డిపో మేనేజర్ మామిడాల సరస్వతి డిపో ఆవరణలో గేట్ మీటింగ్ నిర్వహించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట డిపో అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం మరియు డిపో ఆదాయాన్ని పెంపొందించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆర్టీసీ కార్మికులను ఉద్యోగస్తులను కోరారు. డిపో పురోగతికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉద్యోగులకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ అమృత పాల్గొనగా, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహాముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు






జయశంకర్ భూపాలపల్లి జూన్ 13(వుదయం జిల్లా ప్రతినిధి) మహాముత్తారం పోలీస్ స్టేషన్‌ను భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, సీసీ కెమెరాల పనితీరు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శక పోలీసు సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.డి. రాంకుమార్



హనుమకొండ, జూన్ 13 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రభుత్వ వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ తమ విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ప్రజలందరికీ ప్రభుత్వ వైద్య సేవలు అందేలా చూడాలని హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.డి. రాంకుమార్ ఆదేశించారు. శనివారం ఆయన బాలసముద్రంలోని వడ్డెర కాలనీ, వడ్డేపల్లి మిడిదొడ్డి కాలనీ అంగన్‌వాడీ సెంటర్, ఎస్‌బీహెచ్ కాలనీల్లో జరుగుతున్న ఔట్‌రీచ్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలను, అలాగే వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ల నిల్వ, పంపిణీ తీరును ఆయన పరిశీలించారు. మాతా శిశు సంరక్షణ (MCP) కార్డుల్లో వివరాలను సరిగ్గా నమోదు చేయని ఏఎన్ఎంలపై డీఎంహెచ్ఓ ఆగ్రహం వ్యక్తం చేస్తూ మందలించారు. అనంతరం స్థానిక తల్లులతో మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఓపీ, రికార్డుల నిర్వహణ మరియు వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు. వైద్యులు, సూపర్‌వైజర్లు సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాగా, ఈరోజు కేంద్రంలో 53 మందికి వైద్య సేవలు అందించామని, ఆరుగురు పిల్లలకు 20 డోసుల వ్యాక్సిన్ ఇచ్చినట్లు వడ్డేపల్లి వైద్యాధికారి డాక్టర్ మాలిక డీఎంహెచ్ఓకు వివరించారు. ఈ తనిఖీల్లో వడ్డేపల్లి వైద్యాధికారి డాక్టర్ మాలిక, బోడగుట్ట వైద్యాధికారి డాక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు.

## చల్లగరిగ గ్రామంలో పోలీసుల కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

### భారీగా గుడుంబా పానకం నిషేధిత అంబర్ గుట్కా స్వాధీనం

### ముగ్గురిపై కేసులు నమోదు



చిట్యాల జూన్ 13(వుదయం ప్రతినిధి) : చల్లగరిగ గ్రామంలో పోలీసుల కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ శనివారం చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో, ఎస్ఐ పోచంపల్లి సతీష్ నేతృత్వంలో ముమ్మరంగా కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 15 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి వీధిని, అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా శోధించిన పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పలు కీలక చర్యలు చేపట్టారు. ఈ తనిఖీలలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేశారు.నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా గుడుంబా, నిషేధిత పదార్థాలు విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేశారు.దానిలో భాగంగా గుడుంబా విక్రయిస్తూ పట్టుబడిన కేతిరి సదయ్య, శ్రీపతి బిక్షపతి పై అదేకాక ప్రభుత్వంచే నిషేధించబడిన గుట్కా అమ్ముతున్న బామర్ హీరా సింగ్ లపై కేసు నమోదు చేశారు గుడుంబా పానకం ధ్వంసం చేసి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 10 లీటర్ల తయారు చేసిన గుడుంబాతో పాటు, దాదాపు 300 లీటర్ల గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన పానకాన్ని (బెల్లం ఊట) పోలీసులు గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. నిషేధిత అంబర్ గుట్కా స్వాధీనం: నిందితుడు బామర్ హీరా సింగ్ వద్ద నుండి ప్రభుత్వంచే నిషేధించబడిన సుమారు ₹4,398/ విలువగల అంబర్ గుట్కా నిల్వలను పోలీసులు పట్టుకున్నారు.గ్రామంలో సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి, వాటిని తనిఖీ చేసి వాహనదారులకు ఫైన్ విధించారు. సెర్చ్ ఆపరేషన్ అనంతరం చల్లగరిగ గ్రామ ప్రజలను ఉద్దేశించి పోలీసులు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బాధితులు ఎవరైనా ఉంటే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు లేదా cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. అలాగే గుడుంబా వంటి వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా గంజాయి, గుడుంబా వంటి వ్యసనాలకు యువత, గ్రామస్తులు దూరంగా ఉండాలని.. మైనర్ పిల్లలకు బైక్‌లు ఇచ్చి ప్రమాదాల బారిన పడేయవద్దని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ2 రాజన్, ఎస్ఐ3 ఈశ్వరయ్య తోపాటు 15 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి రోడ్డు మరమ్మత్తు పనుల కోసం సహకరించాలి



చిట్యాల జూన్ 13 (వుదయం ప్రతినిధి) నైన్ పాక గ్రామంలోని పోచమ్మ గుడి రోడ్డు మరమ్మత్తు పనుల కోసం ప్రజలు సహకరించాలి అని నైన్ పాక గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.చిట్యాల మండలం నైన్ పాక గ్రామ కమిటీ అధ్యక్షుడు కంకణాల శంకర్ ఇంటి నుంచి పోచమ్మ గుడి వద్ద నుండి మొరంచ మెయిన్ రోడ్డు వరకు రోడ్డు మరమత్తులు చేపట్టడం కోసం రోడ్డు సర్వే చేసి త్వరలో పనులు ప్రారంభం అయ్యే దిశలో చేపట్టాలని సర్పంచ్ నక్క భాస్కర్ యాదవ్ పనులు ప్రారంభం చేయబోతున్నట్లు తెలిపారు ఇరువైపుల టేకు చెట్లు మరియు ఇతర చెట్లు తొలగించాలని రోడ్డు వైపు ఉన్న రైతులకు తెలిపారు అలాగే మన నైన్ పాక గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ క్రమ క్రమంలో అభివృద్ధికి మన నైన్ పాక గ్రామానికి సహకరించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నైన్ పాక గ్రామ శాఖ అధ్యక్షులు కంకణాల శంకర్ యువ నాయకులు గొర్రె అనిల్ యాదవ్ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు

## కొయ్యూరు పోలీసు అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి



పెద్దపల్లి, జూన్ 13 (పెద్దపల్లి కరెస్పాండెంట్): మంథని నియోజకవర్గంలోని మలహర్రావు మండలం,తాడిచర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి శనివారం కొయ్యూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వన్ ఎస్సై మహేందర్ కుమార్, టూ ఎస్సై కళ్యాణ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంలో పోలీసులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో గ్రామ పంచాయతీ, పోలీసు శాఖ పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం పోలీసు అధికారులు గ్రామాభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు.

## 53వ సారి రక్తదానం చేసిన సామాజిక సేవకుడు అమ్మ అశోక్



శాయంపేట 13 (వుదయం ప్రతినిధి) మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న సామాజిక సేవకుడు అమ్మ అశోక్ ఈరోజు పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో 53వ సారి రక్తదానం చేసి మరో ప్రాణదాతగానిలిచారు. పేద ప్రజలకు అహర్నిశలు సేవలందిస్తూఅవసరమైన వారికి రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడుతున్న ఆయన సేవా స్ఫూర్తి నిజంగా అభినందనీయం. యువతకు ఆదర్శంగా నిలుస్తున్న అశోక్ గారిని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులుబ్లడ్ బ్యాంక్ సిబ్బంది ప్రత్యేకంగాఅభినందిచారురక్తదానం మహాదానం అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తున్న సేవామూర్తి అమ్మ అశోక్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు

## ఘనంగా పునీత అంతోని వారి వేడుకలు







ధర్మసాగర్ జూన్13 (వుదయం ప్రతినిధి ): ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామంలోని సెయింట్ అంతోని దేవాలయంలో విచారణ గురువు ఫాదర్ జోజి బాబు ఆధ్వర్యంలో అంతోని వారి నవదిన ప్రార్ధన లను నిర్వహించారు. ఈరోజు పునీత అంతోని వారి పండుగ వేడుకలకు ముఖ్య అతిథిగా బిషప్ దుగ్గింపూడి విజయపాల్ రెడ్డి పిల్లలకు, సప్రసాదము భద్రమైన అభ్యంగనము ఇచ్చా రు. విజయ పాల్ మాట్లాడుతూ,ప్రేమ ఐక్యత సమాధానము కలిగి జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంతులు, సంఘ పెద్దలు, భక్తులు, పాల్గొన్నారు.

## ఇరవై ఒక్క సంవత్సరంలో 37 సార్లు రక్తదానం

### పలు రాష్ట్రాల్లో యువతకు అవగాహన

### కన్నె సిమ్మర్ కానిస్టేబుల్ రాజు




ఖానాపురం, జూన్ 13 (వుదయం ప్రతినిధి):

2005 సంవత్సరం నుంచి నేటి వరకు 21 సంవత్సరాలలో 37 సార్లు రక్తదానం చేసి ఎంతో మందికి ప్రాణదానం చేసినట్లు కన్నె సిమ్మర్ కానిస్టేబుల్ రాజు తెలిపారు. మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన సిమ్మర్ కన్నే రాజు మాట్లాడుతూ నేడు ఆదివారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా శనివారం 37వ సారి రక్తదానం చేసినట్లు తెలుపుతూ, రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ గత 21 సంవత్సరాలుగా రక్తదానంపై యువతకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలుపుతూ, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు ఏఆర్ 2009 బ్యాచ్ (వరంగల్ సిటీ గార్డ్)లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించుకుంటూ 2005 సంవత్సరం నుండి యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా 5 రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాలలో వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా లక్ష మందికిపైగా యువతకు రక్తదానంపై అవగాహన కల్పించినట్లు తెలుపుతూ, అత్యవసర సమయంలో ఉన్నవారికి 18,469 మందికి, రక్తదాతల సహకారంతో ఉచితంగా రక్తాన్ని అందించడం జరిగిందని తెలుపుతూ, అత్యవసరంలో ఉన్న వారికోసం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకు 78 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కరోన (కోవిడ్ 19) అత్యవసర సమయంలో ప్లాస్మాదానంపై అవగాహన కల్పించి 235 మందికి ప్లాస్మా అందించడం జరిగిందన్నారు. నేడు ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని యువతి యువకులకు తెలుపుతూ, ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉన్నవారు, స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే వారు వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ రాజు (9490115105) ఈ నెంబర్‌ను సంప్రదించగలరని తెలుపుతూ, నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న వరంగల్ పోలీస్ శాఖకు,కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు పత్రికా ముఖంగా శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు.